క్లుప్తంగా

వేములకొండను మండలంగా ప్రకటించాలి



దీక్ష చేపట్టిన అఖిలపక్షం నాయకులు

వలిగొండ : మండలంలోని వేములకొండను నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని ఎంపీటీసీ సామ రాంరెడ్డి కోరారు. మంగళవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో వేములకొండలో నిరసన తెలిపి ఆయన మాట్లాడారు. వేములకొండ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వానికి అనేక పర్యాయాలు విన్నవించుకున్నామని, నేటి వరకు 249రోజులుగా నిరసన చేస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం నూతన మండల కేంద్రంగా ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో బోడ లక్ష్మీ బాలయ్య, వెంకన్న, సుదర్శన్, అంజయ్య, రామనర్సింహ, రవీందర్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



మాట్లాడుతున్న హెచ్ఓ కవిత

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయిల్ పామ్ సాగుపై రాయితీ వివరాలను రైతులుకు వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే బిందు సేద్యంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, బీసీ 90శాతం, జనరల్ 80శాతం సబ్సిడీపై అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీహరి, ఎంపీటీసీ గాలయ్య, నాయకులు శంకరయ్య, యాదిరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి యాదిరెడ్డి, ఏఓ ఉమారాణి, ఆర్టికల్చర్ అధికారి కవిత, ఆయిల్ ఫెడ్ పీఓ హరీష్, ఏఈఓలు తదితరులున్నారు.

కమ్యూనిటీ హాల్స్ ప్రారంభం



రాజాపేట : కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీత, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామంలో ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి నిధులతో ఏర్పాటు చేసిన బీసీ కమ్యూనిటీ హాల్‌ను మంగళవారం ఎమ్మెల్యే గొంగిడి సునీత ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి, వైస్‌ఎంపీపీ కాయితి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు బూర్గు భాగ్యమ్మనర్సిరెడ్డి, గుంటి మధుసూదన్‌రెడ్డి, ఠాకూర్ ధర్మేందర్‌సింగ్, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ వెంకట్‌రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని పెంచికల్‌పహాడ్ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్సీ సీడీపీ నిధులతో నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఈనెల 29వ తేదీతో ఎమ్మెల్సీ పదవీ కాలం ముగిస్తున్న నేపథ్యంలో ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జనగాం పాండు, ప్రకాష్‌గౌడ్, సర్పంచ్ పుష్ప, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, వార్డుసభ్యులు ఉన్నారు.

పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి



తుర్కపల్లి : పోస్టుకార్డుల ద్వారా నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

తుర్కపల్లి : పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపట్టాలని భూక్య సుశీలరవీందర్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహిళలు పోస్టుకార్డులపై సంతకాలు చేసి మోదీకి పంపించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి, పలుగుల నవీన్‌కుమార్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ కొండ్రు ముత్యాలు, సర్పంచ్ నాంసాని సత్యనారాయణ, పరమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని మండల కేంద్రంలో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి పోస్టుకార్డులు పంపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షుడు సోలిపురం అరుణ, రైతు సమితి జిల్లా సభ్యులు ధనలక్ష్మి, నాయకులు పద్మ, లక్ష్మి, సంగీత, రోహిణి పాల్గొన్నారు.

సంగ్రామ యాత్రకు స్వాగతం

చౌటుప్పల్ : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్ర మంగళవారం పట్టణ కేంద్రానికి చేరింది. అంతకుముందు మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు యాత్రకు స్వాగతం పలికారు. వారిలో బోడ సునిల్, కరుణాకర్, లింగస్వామి, లింగస్వామి, యాదయ్య, శ్రావణ్ ఉన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా పశువైద్యశాల

- ఎట్టకేలకు రూ.26.80లక్షలతో ప్రాంతీయ పశువైద్యశాల నిర్మాణం
- నకల సౌకర్యాలతో నూతన భవనం
- హర్షం వ్యక్తం చేస్తున్న పాడిరైతులు



ప్రారంభానికి సిద్ధమైన పశువైద్యశాల భవనం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ప్రాంతీయ పశువైద్యశాల భవన నిర్మాణం ఎట్టకేలకు పూర్తయ్యింది. అంగడిబజార్‌లో ఉన్న పశువుల సంత ఆవరణలో రూ.26.80లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పశువైద్యశాల అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధమయ్యింది. పాత గ్రామపంచాయతీ భవనం చెంతనే ఉన్న మహిళా సంఘానికి చెందిన ఇరుకైన గదిలో దశాబ్దాల కాలంగా పశు వైద్యశాల కొనసాగుతుంది. అదేవిధంగా ఆ భవనం శిథిలావస్థకు చేరి పైకప్పు పెచ్చులూడి ఎప్పుడు కూలి మీద పడుతుందోనని భయంతో సిబ్బంది బిక్కు బిక్కుమంటూ విధులు నిర్వహించే వారు. మోత్కూరు పశుసంవర్ధక శాఖ సహాయ, సంచాలకుల కార్యాలయ పరిధిలో మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల పరిధిలో పశువైద్యశాలు ఉన్నాయి.

రూ.10లక్షల ఎమ్మెల్యే స్పెషల్ ఫండ్‌తో పూర్తి..

ప్రాంతీయ పశు వైద్యశాల నూతన భవన నిర్మాణానికి అప్పటి కలెక్టర్ అనితారామచంద్రన్ 2019లో కృషియల్ బ్యాలెన్స్ ఫండ్ నిధుల నుంచి రూ.16.80 లక్షలు మంజూరు చేశారు. దీంతో 2020లో వైద్యశాల భవన నిర్మాణం పనులకు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శంకుస్థాపన చేశారు. టెండర్ ద్వారా కాంట్రాక్టర్ నిర్మాణం పనులను అప్పట్లోనే చేపట్టారు.ఆ పనులను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షించారు. ఆరు గదులు, వరండాతో సౌకర్యవంతమైన భవనాన్ని నిర్మించారు. అసిస్టెంట్ డైరెక్టర్, స్టోర్ రూమ్, క్లీనిక్, చిన్న జంతువులకు చికిత్స అందించే విధంగా గదులు నిర్మించారు. కాని పలు పనులకు నిధుల కొరతతో అసంపూర్తిగా, అర్ధాంతరంగా ఏడాది పాటు నిలిచిపోయింది. దీంతో పశుసంవర్ధక శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు అసంపూర్తి భవనం పూర్తి కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే స్పెషల్ డెవలప్‌మెంట్ నిధుల నుంచి రూ.10లక్షలు మంజూరు చేయించడంతో త్వరితగతిన టెండర్ ప్రక్రియను మున్సిపల్ అధికారులు పూర్తి చేయించారు. అదనపు నిధులతో పశువైద్యశాల భవనానికి మిగిలిన పనులను పూర్తి చేశారు. మరికొన్ని అదనపు నిధులు మంజూరైతే ప్రహరీ నిర్మించాల్సి ఉంది. భవన నిర్మాణంతో పశువులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందనున్నాయి. భవనాన్ని త్వరగా ప్రారంభించాలని, భవన నిర్మాణంతో పశువులకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని మండల పరిధిలోని పాడిరైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నూతన భవనంతో మెరుగైన సేవలు



నూతన ప్రాంతీయ పశువైద్యశాల నిర్మాణం పూర్తయింది. అతి త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా భవనం ప్రారంభం కానుంది. నూతన భవనంతో రైతులకు మెరుగైన సేవలు అందనున్నాయి. పశువులకు, జీవాలకు చికిత్సతో పాటు ఆపరేషన్లు చేసే అవకాశం ఏర్పడింది. పాత భవనం సమస్యలు తొలగిపోతాయి.

– ఎస్.మోతీలాల్‌నాయక్, ఏడీ, వెటర్నరీ, మోత్కూరు

నిధుల మంజూరు హర్షణీయం



ప్రాంతీయ పశువైద్యశాల నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అర్ధాంతరంగా ఆగిపోయిన భవనానికి స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు రూ.10లక్షలు మంజూరు చేయించడం హర్షణీయం.

– పన్నాల నర్సిరెడ్డి, రైతు, మోత్కూరు.

ఇబ్బందులు తొలగనున్నాయి



కొత్త పశువైద్యశాలతో రైతులు, జీవాల పెంపకందారుల ఇబ్బందులు తొలగిపోతాయి. పాత భవనం ఆసుపత్రికి వెళ్లి అనేక ఇబ్బందులు పడ్డాం. త్వరగా నూతన పశు వైద్యశాలను ప్రారంభించాలి. వైద్యశాలకు నూతన పశు వైద్యాధికారిని నియమించాలి. రైతులకు మెరుగైన సేవలు అందించాలి.

– దేవరపల్లి రంగారెడ్డి, రైతు, ఆరెగూడెం

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

- కలెక్టర్ పమేలా సత్పతి



భోజన షెడ్డును ప్రారంభిస్తున్న కలెక్టర్

భువనగిరి : పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలకు మౌలిక వసతులు కల్పిస్తున్న యువ, స్పందన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాయగిరి గ్రామ పరిధిలో గల జిల్లాపరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్మించిన భోజన షెడ్డు, బాలికలకు మూత్రశాలలు, డిజిటల్ క్లాస్ రూమ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం యువ స్వచ్ఛంద సేవా ప్రాజెక్టు మేనేజర్‌ఆశిష్ పటేల్,యువ ప్రాజెక్టు మేనేజర్ సచిన్ యాదవ్, మహ్మద్ హుస్సేన్, తమ్మినేని అమర్‌నాథ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, డీఈవో కె నారాయణరెడ్డి, సెక్టోరియల్ అధికారి ఎస్ అండాలు,ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య పాల్గొన్నారు.

ప్రజలు పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలి

యాదగిరిగుట్ట : పట్టణంలో చెత్తను సేకరించే మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి ప్రజలంతా సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ అన్నారు. పట్టణంలో మంగళవారం ఉదయం పారిశుద్ధ్య సిబ్బంది పనితీరును కాలనీల్లో తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. పట్టణ ప్రజలు, దుకాణాదారులు, హోటల్ నిర్వాహకులు చెత్తను రోడ్లపై, ఇంటి పరిసరాల్లో పడేయకుండా ఇంటి ముందుకు వచ్చే చెత్త బండిలోనే వేయాలన్నారు. ఆమె వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్, స్థానిక నాయకులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపాలి



సమావేశంలో మాట్లాడుతున్న గోద శ్రీరాములు

వలిగొండ : ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీ రాములు అన్నారు. మంగళవారం మండలంలోని ఆరూరులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ దేశంలో చీకటి యుగం నడిపిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం వారి అరాచకాలకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఎలగందుల అంజయ్య, యానాల దామోదర్ రెడ్డి, బోడ సుదర్శన్, పోలేపాక యాదయ్య, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, కట్ల యాదగిరి, బలికి మొగులయ్య, సాయికుమార్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది



భూదాన్‌పోచంపల్లి : విజేతలకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ, జిల్లా అధికారిణి కృష్ణవేణి

యాదగిరిగుట్ట : చిరుధాన్యాలతోనే బాలింతలు, గర్భిణులకు, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జంగమ్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంగన్‌వాడీ 3లో పోషణ పక్వాడ్‌లో భాగంగా చిరుధాన్యాలతో ఆరోగ్యం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలతో రకరకాల తిను బండారాలను, వంటలను చేస్తూ చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, శోభారాణి, అనురాధ, ఆయా పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పోషకాలు పుష్కలంగా ఉన్న చిరుధాన్యాలను ప్రతిఒక్కరూ తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి కృష్ణవేణి అన్నారు. మంగళవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పోషణపక్షంలో భాగంగా మహిళలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం కపుల్స్(జంటలు)కు వంటల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీడీపీఓ స్వరాజ్యలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ రాజేశ్వరీ, ఏపీఎం సీరజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, శ్రీదేవి, నాగేందర్, అంగన్‌వాడీ, ఆశాలు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలి

బొమ్మలరామారం : గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ప్యారారం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పోషణ పక్షంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఏఎస్‌ఎం పాల్గొన్నారు.

రామన్నపేట : విద్యార్థులు విధిగా సరైన పోషకాహారాన్ని తీసుకోవాలని ఇంద్రపాలనగరం సర్పంచ్ కాటెపల్లి సిద్ధమ్మయాదయ్య తెలిపారు. మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని ఇంద్రపాలనగరం పాఠశాలలో పోషక పక్షోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్‌ఎం అరుంధతి, టీచర్లు బి.సుజాత, ఎం.రేణుక, కె.మంజుల, సావిత్రి, ఆశవర్కర్లు బి.వసంత, ఎం.శ్యామల, టి.వరలక్ష్మి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ బలోపేతానికి రైతులు సహకరించాలి



ఆత్మకూరు(ఎం) : మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి



రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ భిక్షంరెడ్డి

ఆత్మకూరు(ఎం) : రైతులు వ్యవసాయ సహకార సంఘాల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బలోపేతానికి సహకరించాలని పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ 45వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సహకార సంఘంలో తీసుకున్న పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక రుణాలను చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా కొత్త రైతులకు స్వభ్యత్వాలు ఎందుకు ఇవ్వడం లేదని డైరెక్టర్ పంజాల వెంకటేష్ ప్రశ్నించారు. సమావేశంలో డైరెక్టర్‌లు నోముల వెంకట్‌రెడ్డి, బొడిగె వెంకటయ్య, ఎగ్గిరి యాదగిరి, యాదయ్య, మల్లమ్మ, శ్రీరాములు, నర్సింహ, రామచంద్రయ్య, వెంకటేష్, సీఈఓ కిరణ్ పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించేందుకు కృషి

రామన్నపేట : వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆ సంఘం చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన రామన్నపేట వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 17కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులను తక్కువ ధరలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గోదాముల నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేయాలని తీర్మానించారు. 2022–23 జమా ఖర్చులను ఆమోదించారు. కార్యక్రమంలో సీఈఓ జి.జంగారెడ్డి, డైరెక్టర్లు పిట్ట రాంరెడ్డి, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, నక్క యాదయ్య, కొండల్‌రెడ్డి, అంజమ్మ, పాశం రాంరెడ్డి, సర్పంచ్‌లు గుత్తా నర్సిరెడ్డి, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీ సతీష్, మందడి ఉదయ్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆదాయాన్ని పెంచేందుకు కృషి

బీబీనగర్ : పీఏసీఎస్‌లోని లోటు బడ్జెట్‌ను అధిగమించి ఆదాయాన్ని పెంచే విధంగా కృషి చేస్తున్నట్లు బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కార్యాలయంలో నిర్వహించిన మహాజన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రూ.32లక్షల బడ్జెట్ కలిగి వున్న సంఘాన్ని అనతి కాలంలోనే రూ.70లక్షలకు పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ బాలకృష్ణగౌడ్, డైరెక్టర్లు సంజీవరెడ్డి, నాగరాజు, సత్తయ్య, నర్సిరెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సొసైటీ లక్ష్యం

ఆలేరురూరల్ : రైతుల సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయ సహకార సంఘం పనిచేస్తుందని ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ ఎం.మల్లేషం తెలిపారు. మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడిచిన ఆరు నెలల కాలంలో సొసైటీ రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచామన్నారు. 1683 మంది రైతులకు రూ.9కోట్ల పైన పంట రుణాలు అందిచామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం వైస్‌చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్లు గవ్వల నర్సింహులు, మల్లేషం, సిద్దులు, సాగర్‌రెడ్డి, భిక్షపతి, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

దేశంలో అప్రజాస్వామిక పాలన సాగుతుంది



ఆలేరురూరల్ : మాట్లాడుతున్న బీర్ల ఐలయ్య, చిత్రంలో జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : దేశంలో అప్రజాస్వామిక నియంతృత్వ పాలన సాగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దుచేయడాన్ని నిరసిస్తూ పట్టణంలో మంగళవారం సత్యాగ్రహ సంకల్ప్ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మోదీ సర్కార్ దేశ సంపదను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. మోదీ సర్కార్ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు బండ్రు శోభారాణి, పార్టీ మండల అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఎజాజ్, అన్నం సంజీవరెడ్డి, గుట్ట మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు, డైరెక్టర్ సాగర్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, పట్టణ అధ్యక్షురాలు పాము అనీత, ఎంపీపీ అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, అజయ్, లోకేష్, సురేష్ పాల్గొన్నారు.

కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారు

సంస్థాన్ నారాయణపురం : దేశంలో ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని, ఇందులో భాగంగానే రాహుల్‌గాంధీపై మోదీ కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీకి ప్రజలు అండగా ఉన్నారన్నారు. సమావేశంలో రాసమళ్ల యాదయ్య, ఎండీ అక్బర్‌అలీ, రతిపల్లి యాదయ్య, ఏపూరి సతీష్, రమేష్, కృష్ణ, రమేష్, సోమయ్య తదితరులున్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



యాదగిరిగుట్ట రూరల్ : కంటివెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ తోటకూరి అనురాధ

రామన్నపేట : కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం కోరారు. మంగళవారం మండలంలోని కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గండికోట ఆంజనేయులు, పీహెచ్‌సీ వైద్యాధికారి అశ్వినికుమార్, క్యాంప్ ఇన్‌చార్జ్ డాక్టర్ చాందశ్విని పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. మండలంలోని మాసాయిపేటలో మంగళవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని ప్రతిఒక్కరూ తమ కంటి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వంటేరు సువర్ణ, నాయకులు వంటేరు సురేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ వాకిటి అమృతకృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గ్రామశాఖ అధ్యక్షులు గుణగంటి బాబురావు, మధు, సిద్దులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య కోరారు. మంగళవారం మండలంలోని జానకీపురంలో నిర్వహించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ బాలమ్మ, ఎంపీడీఓ చంద్రమౌళి, మండల వైద్యాధికారి ప్రవీణ్, వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు ఉన్నారు.

మున్సిపల్ సమావేశం నిరవధిక వాయిదా

భువనగిరిటౌన్ : స్థానిక మున్సిపల్ సాధారణ సమావేశం నిరవధికంగా వాయిదా పడింది. 55 ఎజెండా అంశాలతో మంగళవారం సమావేశం మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ క్రమంలో ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు కేవలం చెల్లిపుల కోసం మాత్రమే సమావేశం ఏర్పాటు చేస్తున్నారని, వార్డుల్లో చేయాల్సిన అభివృద్ధి పనులు, నిధులు ప్రతినెలా చూపించే ఆదాయ వ్యయాల్లో మున్సిపల్ కమిషనర్ సంతకం ఉండాలి, కాని చైర్మన్ సంతకం ఎందుకు పెట్టినట్లు అని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, బీజేపీ ఫ్లోర్‌లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్ అజిమోద్దీన్ ప్రశ్నించారు. ఎజెండా అంశాలను సరిచేసి మరో సారి సమావేశం ఏర్పాటు చేయాలని కౌన్సిలర్లు పట్టుబట్టారు. దీంతో ఓటింగ్ నిర్వహించి సమావేశం వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి తెలిపారు.

సంక్షిప్త సమాచారం

జెడ్పీటీసీకి ఎమ్మెల్యే పరామర్శ

రాజాపేట : మండల జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్ ఇటీవ ఆనారోగ్యానికి గురికావడంతో మంగళవారం ఎమ్మెల్యే గొంగిడి సునీత పరామర్శించారు. ఈ సందర్భంగా యోగక్షేమాలను తెలుసుకున్నారు.

ఉత్తమ సర్పంచ్‌కు ఎమ్మెల్యే సన్మానం

గుండాల : జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్న గంగాపురం గ్రామసర్పంచ్ దార సైదులును స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత యాదగిరిగుట్టలోని ఆమె నివాసంలో మంగళవారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, మహోదయ్, రంజిత్‌రెడ్డి, రవి తదితరులున్నారు.

అక్రమ అరెస్టులను ఖండించాలి

భువనగిరిటౌన్ : తెలంగాణ ప్రభుత్వం వైఎస్సార్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలను రాష్ట్రంలో ఎక్కడ పర్యటనకు వెళ్లినా అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, దీనిని ప్రతిఒక్కరూ ఖండించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్‌అతహార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కరకాల రమేష్ మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ఎన్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రగతి డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు యూనిట్ 1వారి ఆధ్వర్యంలో మండలంలోని కెర్చిపల్లిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమణ, పీఓ ధనుంజయ్య, ఉపాధ్యాయులు శ్రీశైలం, వెంకటేశం, గోపి, దయాకర్‌రెడ్డి, ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

ఆలేరురూరల్ : గీత కార్మికుడికి తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గొలనుకొండ గ్రామానికి చెందిన గీత కార్మికుడు మరియాల సత్తయ్య మంగళవారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తున్న క్రమంలో కాలుజారి కింద పడి తలకు, చేతులు ,కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అతడిని ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

సైన్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

రాజాపేట : చుక్క లక్ష్మీబాయి జ్ఞాపకార్థం చుక్క రామయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఈనెల 27న నిర్వహించిన 13వ అమ్మ సైన్స్ టాలెంట్ టెస్టులో మండల కేంద్రంలోని మోంటిసోరి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా వారికి సీఎల్‌బీ అవార్డ్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డాక్టర్ సీఎన్ రెడ్డి చేతులమీదుగా మంగళవారం ప్రశంసపత్రాలు, జ్ఞాపికలను అందజేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ దశరథగౌడ్, ప్రిన్సిపాల్ కమల్‌హాసన్ తెలిపారు.

పశుసంపదను కాపాడుకోవాలి

చౌటుప్పల్ : పశుసంపదను కాపాడుకోవాలని లింగోజిగూడెం మున్సిపల్ కౌన్సిలర్ బండమీది మల్లేషం తెలిపారు. దీవీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి అనంతరం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

అనర్హులకు ఇళ్లు కేటాయించారని నిరసన

ఆలేరురూరల్ : నిరుపేదలకు అన్యాయం చేసి అనర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశారని పలువురు లబ్ధిదారులు మంగళవారం స్థానికంగా డబుల్ ఇళ్ల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఇళ్లు పొందిన వారి భర్తల ఆధార్‌కార్డులను చెక్ చేయాలని వారి పేర్లతో ఇళ్లు, ప్లాట్లు భూములు ఉన్నాయని పేర్కొన్నారు. తహసీల్దార్ రామకృష్ణ పారదర్శకంగా విచారణ చేయకుండా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారి పేర్లు రాత్రికి రాత్రి మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దరఖాస్తుదారులు గౌరవరపు అరుణ, కుడికాల నాగలక్ష్మి, ఎండీ సర్వర్, మంజుల, సఫియాబేగం, సోమలక్ష్మి ఉన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం

వలిగొండ : మండల, పట్టణ కేంద్రాలలో రోడ్ల విస్తరణకు రూ.12కోట్ల నిధులు మంజూరు చేయించినందుకుగాను సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి చిత్రపటానికి బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రమేష్, లింగస్వామి, రత్నయ్య, రవి, సత్యనారాయణ, రాములు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం జెడ్పీ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు మంగళవారం పుడమీ సాహితీవేదిక ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ జాతీయ అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి, సర్పంచ్ కాటెపల్లి సిద్దమ్మయాదయ్య, మమతారెడ్డి, జానీ, హరి, హెచ్‌ఎం పాండు, ఉపాధ్యాయులు ఉన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నిక

ఆలేరురూరల్ : ఆలేరు బార్ అసోసియేషన్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావుల రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వీరస్వామి, జనరల్ సెక్రటరీ గొట్టిపాములు సాయికృష్ణ, జాయింట్ సెక్రటరీ కిరణ్‌కుమార్, కోశాధికారి బి.హనుమాన్ ఎన్నికయ్యారు.

31న సంత సీల్డ్‌కవర్ టెండర్

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలో గల పశువుల సంత వేలాన్ని పలుమార్లు నిర్వహించినప్పటికి సరైన వేలం ధర పలకకపోవడంతో ఈనెల 31న సీల్డ్ కవర్ టెండర్‌ను నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి అలివేలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకు సేవలు విస్తరిస్తాం



మాట్లాడుతున్న చైర్మన్ వెంకటబాలసుబ్రహ్మణ్యం

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు బ్యాంక్ చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో బ్యాంకు 46వ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సర అంచనా వార్షిక బడ్జెట్‌ను ఆమోదించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నూతన టెక్నాలజీతో ఖాతాదారులను మెరుగైన సేవలందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు రూ.168.71 కోట్ల డిపాజిట్లు సేకరించామని, రైతులు, వ్యాపారులకు రూ.106.38 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సూరెపల్లి రమేశ్, డైరెక్టర్లు సీత దామోదర్, భోగ విజయ్‌కుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ, ఎల్లస్వామి, కవిత, అర్చన, వేణు, భాస్కర్, మాజీ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్, సుదర్శన్, యాదగిరి, సీత రాములు, సిద్దిరాములు, శంకరయ్య, మేనేజర్లు మధుసూధన్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు డ్రోన్‌తో పిచికారీపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న భారతీయ వరి పరిశోధనా సంస్థ అధికారులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్ గ్రామ పంచాయతీ పరిధిలోని రేగులకుంట గ్రామానికి చెందిన రైతు తండ శ్రీశైలం వ్యవసాయ క్షేత్రంలో హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గల భారతీయ వరి పరిశోధనా సంస్థ వారు డ్రోన్ ద్వారా వరిలో పురుగు మందులు, తెగుళ్ల మందు పిచికారీపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ మాట్లాడుతూ.. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడం వలన సమయం ఆదా అవ్వడంతో పాటు కూలీల కొరత ఉండదని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, అధిక దిగుబడులు కూడా వస్తాయని అన్నారు. స్ప్రేయర్లతో పురుగు మందులు పిచికారీ చేసినట్లయితే ఎకరానికి గంట నుంచి రెండు గంటల సమయం పడుతుందని, అదే డ్రోన్ ద్వారా కేవలం ఆరు నిమిషాల సమయం మాత్రమే పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాంకేతిక అధికారి టి. వెంకయ్య, ఏడీఏ బి. వెంకటేశ్వరావు, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, ఏఓ శిల్ప, ఏరువాక శాస్త్రవేతలు మధు, శేఖర్, అనిల్, ఏఈఓ , రైతులు పాల్గొన్నారు.